# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 28
జూన్ 2025



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**మహాదేవపూర్ జూన్ 27, ( నినాదం న్యూస్ ):** .జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వివరాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండలం లోని ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి 89 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతోపాటు ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ రాణి బాయి, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, విలాస్ రావు, కటకం అశోక్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి

**-ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన మంత్రి సీతక్క**



**మంగపేట,జూన్ 27(నినాదం న్యూస్) :** గ్రామాలలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రభావితం ఉన్నందున వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ) అన్నారు. శుక్రవారం మంగపేట మండలంలోని మల్లూరులో చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. గ్రామాలలో ప్రజల ఆరోగ్య స్థితిని, ఆసుపత్రులలో మందుల నిల్వల గురించి చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమునను మంత్రి సీతక్క అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు సంబంధించిన మందులను ఆసుపత్రులలో ఎక్కువ శాతం అందుబాటులో ఉంచుకోవాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.

## ప్రమాదకరంగా మూల మలుపులు



**హుజూర్ నగర్ ,గరిడేపల్లి జూన్ 27 ( నినాదం న్యూస్):** మండలంలో గరిడేపల్లి-సూర్యాపేట ప్రధాన రహదారిపై ఉన్న మర్రికుంట వద్ద ప్రమాదకర మూలమడతలు ప్రజల ప్రాణాలను అపహాస్యం చేస్తున్నాయి. ఈ రహదారిపై ఒక కిలోమీటర్ వ్యవధిలోనే సుమారు 9 ప్రమాదకర మలుపులు ఉండటంతో వాహనదారులు ప్రతి రోజూ ఆందోళనకర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.తాజాగా శుక్రవారం ఉదయం మర్రికుంట వద్ద ఉన్న మలుపులో వేగంగా వస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డుపక్కనే ఉన్న వ్యవసాయ కెనాల్ లోకి దూసుకెళ్లింది. మరో కారు మోరి కుంట బ్రిడ్జి వద్ద కాలువలోకి పడబోయింది. అదృష్టవశాత్తు ప్రాణనష్టం లేకపోయినప్పటికీ, ట్రాక్టర్ పూర్తిగా దెబ్బతింది. ఇదే ప్రాంతంలో గతంలోనూ అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయి.ప్రజలు ఎన్నిటికప్పుడు సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లినా, రోడ్డు నిర్మించిన ఆర్ అండ్ బి అధికారులు,వాహన చలన నియంత్రణ బాధ్యత వహించే పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రమాదకర మలుపుల్లో హెచ్చరిక బోర్డులు లేకపోవడం, వేగ నియంత్రణ కోసం రంబుల్లు లేదా బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడం ప్రమాదాలకు కారణమవుతోంది.స్థానికులు ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, ప్రమాదకర మలుపుల్లో స్పష్టమైన హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రణ ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు.

## సీఐ, మఠంపల్లి పోలీసులను అభినందించిన ఎస్పీ



**హుజూర్ నగర్ జూన్ 27 ( నినాదం న్యూస్ ):** జైలు శిక్ష అనుభవిస్తూ పెరోల్ పై వచ్చి ఆరు సంవత్సరాలుగా తప్పించుకుని పరారీలో తిరుగుతున్న ఖైదీని అరెస్ట్ చేసిన కేసులో హుజూర్నగర్ సిఐ చరమందరాజు ను, మఠంపల్లి పోలీసులను, జిల్లా ఐటి కోర్ సిబ్బందిని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ అభినందించారు. ఈ మేరకు జిల్లా కార్యాలయం నుండి వచ్చిన మెరిటోరియస్ సర్టిఫికెట్ రివార్డును సిఐ చరమంద రాజు కు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమంగా విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బందికి అందించే రివార్డులలో అత్యుత్తమైనది మెరిటోరియస్ సర్వీస్ రివార్డ్ ను సిఐ కి మఠంపల్లి పోలీస్. సిబ్బందికి అందించారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం కేటాయించాలి

**-బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఆసరి రాజయ్య**



**సుల్తానాబాద్, జూన్ 27(నినాదం న్యూస్):**స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం కేటాయించాలని సుల్తానాబాద్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆసరి రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం కేటాయింపులు ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కన్న రమేష్ ,కుందేళ్ళ తిరుపతి,మాదాసు గోవర్ధ న్, ఆది కోటేశ్వరరావు, కుందేళ్ళ కనకయ్య,సంకరి సంపత్, సంకరి ఓదెల ,అర్జుకొండ మహేష్ ,గున్నా ల ప్రవీణ్ ,ముత్యమాల గౌతమ్ రతినికాంత్ ,పడా ల రంగస్వామి,సూరంపల్లి సంపత్యుయ్య ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వోను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**కాగజ్ నగర్ నినాదం:** కాగజ్ నగర్ లో నూతనంగా పదవిబాధ్యతలు చేపట్టిన మధుకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపిన బి ఆర్ఎస్ నాయకులు మండలంలోని పలు సమస్యలు పరిష్కరించే విధంగా దృష్టి సారించాలని ఎమ్మార్వో కు కలిసి విన్నవించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావ్ మాజీ కౌన్సిలర్ నక్క మనోహర్ మాజీ సర్పంచ్ చింతపురి లక్ష్మి మరియు లారీ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ పాల్గొన్నారు

# ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలను కొనసాగిస్తాం

- రహదారులు మెరుగుతో రాకపోకలలో సౌలభ్యం
- రాష్ట్ర మంత్రి సీతక్క



**.మంగపేట, జూన్ 27 ( నినాదం న్యూస్ ) :** ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పేదల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరంగా కొనసాగిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ) అన్నారు. శుక్రవారం మంగపేట మండలంలోని బ్రాహ్మణపల్లి , అకినేపల్లి మల్లారం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ, నిర్మాణ పనులను, అకినేపల్లి మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో అంతర్గత రహదారుల (సిసి రోడ్లు) నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ), మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ రహదారుల పనులు పూర్తయిన తర్వాత ప్రయాణికులకు రాకపోకలలో సౌలభ్యత కలుగుతుందని, ములుగు జిల్లాలో అభివృద్ధి మరింత వేగంగా జరగనుందన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అకినేపల్లి మల్లారం అంటే తనకెంతో అభిమానం అని, జిల్లాలో మహమ్మద్ గౌస్ పల్లి నుండి మొదలుపెడితే అకినేపల్లి మల్లారం వరకు పలు అభివృద్ధి పనులు ప్రారంభిస్తూనే ఉన్నామని అన్నారు. అకినేపల్లి మల్లారంలో పి.హెచ్.సి సబ్ సెంటర్ ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గత వర్షాకాలంలో భారీ వర్షాల వలన అకినేపల్లి మల్లారం గ్రామం చుట్టూ రహదారులు రాకపోకలు నిలిచిపోవడం పడవల సహాయంతో నిత్యవసర సరుకులను స్వచ్ఛంద సంస్థల ద్వారా అందించామని, ఇండ్లు లేనివారికి మొదటి విడతలో కొన్ని ఇండ్లను మంజూరు చేశామని, రెండవ విడుతలో అర్హులను గుర్తించి ఇండ్లను అందిస్తామని అన్నారు. అకినేపల్లి మల్లారం గ్రామానికి ప్రభుత్వ నిధులు ఎక్కువ శాతంలో అందిస్తామని తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్నా కూడా రాష్ట్రంలో నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలన్నీ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇతర రాష్ట్రాలలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే మన సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇల్లు, ప్రతి పేదవాడికి సన్నబియ్యం రేషన్ షాపుల ద్వారా అందిస్తున్నామని, విద్యార్థినీ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు పెంచామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా అందిస్తామని, జిల్లా యంత్రాంగం కూడా ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రభుత్వ అమలు చేసిన ప్రతి ఒక్క సంక్షేమ పథకాలను అందించడంలో కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా అందిస్తామని, ఏ ఒక్కరు కూడా నిరుత్సాహపడ కూడదని, ఇప్పటివరకు మొదటి విడత ఇండ్ల మంజూరు జరిగిందని, రెండో విడతలో మిగిలిన నిరుపేదలకు మంజూరు చేయబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భద్రు, మండల వ్యవసాయ శాఖ అధికారి నేదునూరి చేరాలు, ఐకేపీ ఏపీఎం అప్పారావు, డిప్యూటీ తహశీల్దార్ మల్లేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జి కర్రి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల జూనియర్ కళాశాలలో మూత్రశాలల కొరత



- శిథిలావస్థకు చేరిన కాలేజీ ల్యాబ్ భవనం
- కళాశాలను సందర్శించిన ఐద్వా నేతల బృందం

**.వనపర్తి ప్రతినిధి, జూన్ 27(నినాదం న్యూస్)** వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో మూత్రశాలల కొరతతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల అన్నారు. శుక్రవారం ఐద్వా బృందం నాయకులు కళాశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 650 మంది విద్యార్థులు ఉన్న కళాశాలలో కేవలం మూడు మూత్రశాలలు మాత్రమే ఉండడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని, విద్యార్థుల ఆరోగ్యం, గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని ఆమె మండిపడ్డారు. ఒక్కో విద్యార్థినికి ప్రాథమిక హక్కులు కలిగి ఉండాలనీ, కానీ ఇక్కడి కళాశాలలో పరిస్థితి చూస్తే ఎంత నిర్లక్ష్యంగా ఉందో స్పష్టంగా అర్థమవుతుందని చెప్పారు. తక్షణమే కొత్త బాత్రూంలు నిర్మించి విద్యార్థుల ఆత్మగౌరాన్ని కాపాడాలని ఆమె డిమాండ్ చేశారు. కళాశాలలో ల్యాబ్ బిల్డింగ్ పూర్తిగా పాతబడి గోడల నుంచి పెచ్చులు రాలుతున్నాయని, విద్యార్థినిలు తరగతుల గదిలో భయంతో కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ఎమర్జెన్సీ సమయంలో రాజీవ్ చౌక్ లో ఉన్న సులబ్ కాంప్లెక్స్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.




ప్రతి విద్యార్థిని సురక్షితమైన వాతావరణంలో చదవాలనే హక్కు కలిగి ఉందని, కానీ ఇక్కడి భవనాలు ప్రమాదకరంగా మారి భయాందోళనలో విద్యార్థులు బిక్కుబిక్కుమంటున్నారని చెప్పారు. వెంటనే మరమ్మతులు చేపట్టి విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం జరగకుండా చూడాలని ఆమె అధికారులను కోరారు. ఈ పరిస్థితులపై విద్యాశాఖ, ఇంటర్మీడియట్ బోర్డు, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఐద్వా సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. సమస్యలు పరిష్కరించుకుంటే హక్కుల కోసం పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కోశాధికారి కవిత, సహాయ కార్యదర్శి రేణుక, కమిటీ సభ్యురాలు శ్యామల, విద్యార్థులు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ కవిత.. నోరు జాగ్రత్త



**పెద్దపల్లి రూరల్ జూన్ 27(నినాదం):** భారత దేశంలో ఒక పరిపాలనా దక్షులడిగా పేరు గాంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి తెలంగాణ జాగృతి మహిళా నాయకురాలు కవితకు లేదని టీడీపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు అక్క పాక తిరుపతి విమర్శించారు. బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ మాట్లాడిన కవిత వ్యాఖ్యలపై అక్కపాక ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో నెలల తరబడి చిప్పకూడు తిన్న కవిత బు బుద్ధి మారలేదని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విమర్శలకు దిగడం అవివేకం అన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద నీటిని పట్టుకుని, రాయలసీమ,పల్నాడు ప్రాంతాలకు సాగునీరు,తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తాజా ప్రభుత్వ నిర్ణయం ద్వారా,పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పరిపాలనా శక్తిని అందిస్తూ,రాష్ట్రం జలస్వావలంబన దిశగా ముందడుగు వేసేందుకు ఉపక్రమించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయంగా జరుగుతున్న విమర్శ,ప్రతి విమర్శలు ప్రజలకు సముచితంగా తెలిసే ఆస్కారం ఉండాలన్నారు.దీనిపై అర్థవంతమైన చర్చ జరగాలని అక్కపాక కోరారు.ఇవేమి పట్టించుకోకుండా మనది మంగళవారం మందిది సోమవారం అన్నట్లు బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు గాడి తప్పుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యాని తినిపించి దీనిపై అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం లేదన్న కవిత విమర్శలు సరికావని స్పష్టం చేశారు.కేంద్ర జలశక్తి వనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు కూడా ఫిర్యాదులు చేశారని దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయని,కేంద్ర ప్రభుత్వంతోపాటు అదేవిధంగా న్యాయస్థానాలు కూడా ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయన్నారు.ఇవన్నీ పెట్టుకొని బనకచర్లపై రాజకీయంగా లబ్ది పొందేందుకు కవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదమని అన్నారు. కదలని బొమ్మకు కవితలు చెప్పినా మారని మనిషికి నీతులు చెప్పినా ఒక్కటేనని,ఆ విషయం కవిత విషయంలో రూఢీ అవుతుందని ఎద్దేవా చేశారు.ఆంధ్ర పర్యటనలో ఆనాడు చేసిన వాగ్దానాలు హామీలు మరిచిపోయారా ? అని వాటికి సంబంధించిన మీడియా క్లిప్పింగ్స్ తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. మీ తండ్రి కెసిఆర్ పరిపాలన విధ్వంసం గురించి మాట్లాడవా..?మీ తండ్రి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి కవిత మాట్లాడితే బాగుంటుందని అక్కపాక తిరుపతి డిమాండ్ చేశారు.కాళేశ్వరం అక్రమాలపై కెసిఆర్,మీ బావ హరీష్ రావుల తీరుపై నోరు విప్పితే బాగుంటుందని కోరారు.అదేవిధంగా కవిత సోదరులు కేటీఆర్ ఈ ఫార్ములా రేస్, డ్రగ్స్ దందా,ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కవిత స్పందిస్తే ప్రజలు హర్షిస్తారని పేర్కొన్నారు. పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షుడు కొప్పుల మురళి ప్రధాన కార్యదర్శి పెర్క శ్రీనివాస్.పాల్గొన్నారు.

## మన గ్రామాలను పి.ఏ.ఐలో అచీవర్స్‌గా నిలపాలి



**.పెద్దపల్లి, జూన్ 27(నినాదం):** మన గ్రామాలను పి.ఏ.ఐ (పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్) లో అచీవర్స్ గా నిలపాలని,కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి అంశంలో కనీసం 90 శాతం గ్రామాలలో క్షేత్రస్థాయిలో అమలు అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై సంబంధిత అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో పాలనకు సంబంధించి 10 శాఖ లలో పలు అంశాల వివరాలను సేకరించి పంచాయతీ కార్యదర్శి లాగిన్ నందు వివరాలను జూలై నెలాఖరు వరకు నమోదు చేయాలని అన్నారు.మండల స్థాయిలో సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులు వివరాలను సరి చూసి ఏదైనా తప్పులు ఉంటే సరిచేసి సెప్టెంబర్ చివరి వరకు జిల్లా స్థాయికి పంపాల్సి ఉంటుందని అన్నారు. అక్టోబర్ నెలలో జిల్లా స్థాయి, నవంబర్ నెలలో రాష్ట్ర స్థాయి అవసరమైన సవరణలు జరుగుతాయని అన్నారు.గ్రామాలలో పాలన పని తీరు 90 శాతం మెరుగ్గా ఉండేలా చూడాలని, ఆన్ లైన్ లో నమోదు చేయడమే కాకుండా క్షేత్రస్థాయిలో ఏవైనా లోటుపాట్లు ఉంటే వాటి సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల పరిరక్షణలో కామ్రేడ్ ఓంకార్ పాత్ర ఎనలేనిది




**.వరంగల్ జూన్ 27 ( నినాదం న్యూస్ ) :** పౌర హక్కులు రాజ్యాంగ పరిరక్షణ కోసం కామ్రేడ్ ఓంకార్ చేసిన ఉద్యమాలు త్యాగాలు ఎనలేనివని ఆయన స్ఫూర్తితో ప్రమాదంలో ఉన్న భారత రాజ్యాంగాన్ని పౌర హక్కులను రక్షించుకునేందుకు ప్రతి పౌరుడు పూనుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి సిపిఎం జిల్లా నాయకురాలు నలిగంటి రత్నమాల న్యూ డెమోక్రసీ గ్రేటర్ కార్యదర్శి రాచర్ల బాలరాజు లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కనపెల్లి యాదగిరి న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు నున్న అప్పారావు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ ప్రజా సంఘాల నాయకులు సోమ రామమూర్తి కేడల ప్రసాద్ ఫుడ్ అడ్వైజరీ కమిటీ మాజీ సభ్యులు బానోతు సంగులాల్ లు పిలుపునిచ్చారు.
ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా పౌర హక్కుల పరిరక్షణ ఓంకార్ పాత్ర అనే అంశంపై వామపక్ష కమ్యూనిస్టు సామాజిక ప్రజా సంఘాల బాధ్యులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పౌర హక్కుల పరిరక్షణకై అసెంబ్లీ టైగర్ మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ పాత్రను వివరిస్తూ అధ్యక్షత వహించిన పెద్దారపు రమేష్ నోట్ ప్రవేశపెట్టారు. అనంతరం సమావేశానికి హాజరైన వక్తులు ప్రసంగిస్తూ కేంద్రంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఈడి సిబిఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీ నాయకులను అక్రమంగా జైలులో పెట్టుతున్నదని విమర్శించారు. అర్బన్ నక్సలైట్లని టెర్రరిస్టులని రకరకాల పేర్లతో నిర్బంధం ప్రయోగిస్తూ మావోయిస్టుల పేరుతో బూటకపు ఎన్ కౌంటర్లతో అడవిలో మూలవాసులైన ఆదివాసీలను కాల్చి చంపుతున్నారని అటవీ సంపద కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుటకు దోచిపెడుటకు అనేక కుట్రలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగంలోని మూడవ భాగంలో ఆర్టికల్స్ 14 నుంచి 24 లో పొందుపరచబడిన స్వేచ్ఛ సమానత్వ మత విద్య సాంస్కృతిక రాజ్యాంగ ప్రాథమిక హక్కులను కాలరాస్తూ పౌరులుగా స్వేచ్ఛగా జీవించలేని స్థితికి నెట్టివేస్తున్నారని 1975 ఎమర్జెన్సీ కంటే భిన్నంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తూ ప్రజాస్వామిక పత్రిక స్వేచ్ఛను సైతం హరించి వేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు కామ్రేడ్ ఓంకార్ పౌర హక్కులు శాంతిభద్ర సమస్యలపై అసెంబ్లీలో సుమారు రెండు గంటలకు పైగా మాట్లాడి ప్రజా పోరాటాల పరిరక్షణకై హక్కులకై గలమెత్తి చట్టసభలకు వన్నె తెచ్చి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా భార్గవ కమిషన్ వేయించి సాక్షులను ప్రవేశపెట్టి పాలకవర్గాల గుట్టు రట్టు చేసిన గొప్ప యోధుడు కామ్రేడ్ ఓంకార్ ని ఆయన పౌర హక్కుల రక్షణ కోసం చేసిన కృషి నేటికీ ఎంతో అనుసరణీయమన్నారు. ఈ క్రమంలో ప్రమాదంలో ఉన్న పౌర హక్కులను కాపాడుకునేందుకు వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆ దిశలో ప్రతి పౌరుడు ఉద్యమాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అసంఘటిత కార్మిక సంఘాల నాయకులు నలిగంటి చంద్రమౌళి ప్రజాసంఘాల నాయకులు ఓదెల రాజన్న అనిత ఎండి ఇస్మాయిల్ ఐతం నాగేష్ మైదం సంజీవ్ ఎండి సలీం ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ అప్పన్నపూరి నరసయ్య నలివెల రవి పరిమళ గోవర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి

- బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి.గుడ్ల వెంకటేష్
- మూడోసారి ప్రధాన కార్యదర్శిగా గుడ్ల



**సుల్తానాబాద్, జూన్ 27 (నినాదం న్యూస్):** మున్సిపల్ లో బిజెపి పార్టీ బలోపేతానికి తన వం తు కృషి చేస్తానని నూతనంగా పట్టణ ప్రధాన కార్యదర్శిగా మూడోసారి ఎన్నికైన గుడ్ల వెంకటేష్ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా మూ డోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం గర్వంగా ఉంద ని అన్నారు. పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నాపై నమ్మకంతో పార్టీ బా ధ్యతలు అప్పజెప్పిన జిల్లా అధ్యక్షులుకర్రె సంజీవ రెడ్డి , మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణ రె డ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు , జి ల్లా కార్యదర్శి సొదరి మహేందర్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, కామిని రాజేంద్ర ప్ర సాద్, వేగోళం శ్రీనివాస్, కొమ్ము తిరుపతి కి బిజె పి పట్టణ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.


# కాకతీయ విద్యాసంస్థల.. ఘరానా మోసం!

**విద్యార్థుల జీవితాలతో చెలగాటం**

**పేరుకు కాకతీయ బ్రిలియంట్..**

**అడ్మిషన్లు కృష్ణవేణి పాఠశాల**

**విద్యాశాఖ కమిషనర్‌ర్‌కు ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం**



**జమ్మికుంట, జూన్ 27 (నినాదం న్యూస్)** పేరుకు అదో పెద్ద విద్యాసంస్థ.. కానీ అందులో జరుగుతున్నవన్నీ ఘరానా మోసాలే.. అడ్మిషన్లు ఓ పాఠశాల పేరు మీద.. చదువుకునేది మరో పాఠశాలలో.. ఈ కథంగమంతా రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన ఓ ప్రైవేటు పాఠశాలలో జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తించడం పలు సందేహాలకు నిదర్శనం అవుతున్నాయని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం ఆరోపించారు. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ
గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థుల తల్లిదండ్రుల అవసరాలను ఆసరాగా చేసుకుని జమ్మికుంట పట్టణంలో అత్యుత్తమ విద్యాసంస్థగా పేరుగాంచిన కాకతీయ విద్యా సంస్థలలో ఘరానా మోసం బయటపడిందని అన్నారు. ధనార్జనే ధ్యేయంగా భావించి తమకు నచ్చిన రీతిలో విద్యాసంస్థలను నడుపుతూ ఒకటి కాదు రెండు కాదు దాదాపు 698 అడ్మిషన్లను కృష్ణవేణి పాఠశాలలో నమోదు చేసి కాకతీయ బ్రిలియంట్ స్కూల్ అని చెప్పి మోసానికి తెర తీశారు కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యం అని మండిపడ్డారు. జమ్మికుంట పట్టణంలోని కృష్ణవేణి విద్యాసంస్థ పేరు మీద కాకతీయ బ్రిలియంట్ విద్యాసంస్థ నడుస్తుంది అని పలుమార్లు జిల్లా విద్యాశాఖ అధికారులతో పాటు మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఉదాసీన వైఖరి ప్రవర్తిస్తూ చూసి చూడనట్లు వ్యవహరించారు అని తెలిపారు. గత 2024-2025 విద్యా సంవత్సరంలో మొత్తం 698 అడ్మిషన్లు
యుడయాస్ ప్రభుత్వ ఆమోదిత వెబ్సైట్లో కృష్ణవేణి పాఠశాల పేరు మీద ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ 2025-2026 విద్యా సంవత్సరంలో కృష్ణవేణి పాఠశాల పేరు మీదనే అడ్మిషన్లు నమోదు అవుతున్నాయి. కృష్ణవేణి పాఠశాల కు సంబంధించిన బోర్డులు కానీ పాఠశాల విద్యార్థుల దుస్తులు కానీ ఏమీ కానరాకుండా వ్యాన్లు సైతం మొత్తం కాకతీయ బ్రిలియంట్ పాఠశాల పేరు మీదనే ఉన్నాయి. రాష్ట్రస్థాయిలో అత్యధిక గుర్తింపు పొందిన కాకతీయ పాఠశాలలో ఇంత పెద్ద దోపిడీ జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ కు విద్యాధికారుల కు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ ఫిర్యాదులు చెత్తబుట్టలకు మాత్రమే పరిమితమయ్యాయని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం పేర్కొన్నారు. విద్యార్థుల యొక్క జీవితాలతో చెలగాటమాడుతున్న కాకతీయ విద్యాసంస్థల మోసాన్ని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కు సాక్షాధారాలతో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పేరు మీద అడ్మిషన్లు ఉండి కాకతీయ స్కూల్ నడుపుతున్న యజమాన్యం పై చర్యలు తీసుకోవడంతో పాటు వారికి కొమ్ము కాస్తున్న అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉనికి చాటుకోవడానికి ఊకదంపుడు ఉపన్యాసాలు

- **సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ లేదు**
- **వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మండిపాటు**

**వనపర్తి ప్రతినిధి, జూన్ 27(నినాదం న్యూస్) :** ఉనికి చాటుకోవడానికి ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్నారని, సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. శుక్రవారం సీఎల్పీ సమావేశ మందిరంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మదుసూధన్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డిలో నార్లాపూర్ నుంచి ఏదులకు వచ్చే లింకు కెనాల్లే పూర్తికాలేదు నీళ్లు వస్తాయని మాట్లాడడం మీ అవగాహన రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ నాయకులు సత్యదూరమైన ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. జూరాల ప్రాజెక్టులోని 62 గేట్లల్లో 58 గేట్లు బాగున్నాయని, నాలుగు గేట్లకు మరమ్మత్తులు అవసరం ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు చేపట్టిందని, త్వరలోనే నాలుగు గేట్లను సైతం పటిష్టపరుస్తామని మేఘారెడ్డి పేర్కొన్నారు. నాడు టెండర్లు పిలిచి నిధులు



మంజూరు చేయని బీఆర్ఎస్ నాయకులు, నేడు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ అంతా అయిపోయినట్లు తామేదో గతంలో ఉద్ధరించినట్లు మాట్లాడడం వారి ఉనికిని కాపాడుకోవడం కోసమే తప్ప వేరొకటి కాదని ఆయన అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 90శాతం పూర్తయిందని కేవలం 10 శాతం పనులు పూర్తి చేస్తే నీళ్లు ఇవ్వవచ్చునని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. నార్లాపూర్ నుంచి ఏదులకు వచ్చే లింకు కెనాల్లే నేటికీ పూర్తి కాలేదని నీళ్లు ఎలా వస్తాయని వారు ప్రశ్నించారు. నాడు ఎన్నికల స్టంట్ కోసం ఆన్ చేసిన మోటర్లు సీఎం హెలికాప్టర్ దిగేలోపే బంద్ అయ్యాయన్నారు. వారు అడిగినట్లు 10 శాతం పనులకు కావలసిన 3వేల కోట్లను ఇప్పిస్తామని చేతనైతే ప్రాజెక్టు పూర్తి చేసి చూపియాలని వారు సవాల్ విసిరారు.కుర్చీలు వేసుకుని కూర్చొని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మాట్లాడి...అందిన కాడికి దండుకున్న నాటి మాజీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. డిండి ప్రాజెక్టు విషయంలో ఆరోపణలు చేసే ముందు ఆ పాపం ఎవరిదని ఆలోచించాలన్నారు. 2019 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి, అప్పటి నీటిపారుదల శాఖ మంత్రులు నార్లాపూర్, ఏదుల, ఒట్టెం రిజర్వాయర్లకు సంబంధించి సర్వేలు చేసి చెప్పింది మీరే అనేది మరిచిపోయి నేడు నిస్సిగ్గుగా మాట్లాడడం హాస్యాస్పదమని ఆయన అన్నారు.వనపర్తి జిల్లాలోని ప్రాజెక్టులపైనే సరైన అవగాహన లేని మీరు రాష్ట్ర ప్రాజెక్టుల గురించి, మా ముఖ్యమంత్రి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఘోర పరాజయమైన మీరు నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం ఇజ్జత్ అయిన కాపాడుకోవాలని, ఇలాంటి నీతిమాలిన నిందారోపణలు వేయకూడదన్నారు.లోకల్ బాడీ ఎన్నికల్లో సైతం మీకు గుండు సున్నే మిగులుతుందని ఆయన ఎద్దేవా చేశారు.

# ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి

- **విద్యను వ్యాపారం చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బంది పెడితే ఊరుకోం**
- **ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్**

**జమ్మికుంట, జూన్ 27 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని, మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ అన్నారు. శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలనుసందర్శించి, విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం



మండల కార్యదర్శి రాంపెల్లి రోహిత్ అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక మండల కేంద్రంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలను అభివృద్ధి పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో సైన్స్ విద్యార్థులకు ల్యాబ్స్, ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా కంప్యూటర్స్ లాంటి పరికరాలను అందుబాటులో ఉంచి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోని ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు లేరనే సాకుతో ప్రభుత్వం 12ఎస్సీ గురుకుల ఇంటర్ కళాశాలలను మూసివేసే నిర్ణయాన్ని మానుకోవాలన్నారు.

హుజురాబాద్ లో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పాఠశాలల వ్యాపార కేంద్రాలుగా మారాయని తమ వద్దనే వస్తువులు కొనాలని పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ టైం బెల్ట్ ఇతర వస్తువులు పోతున్నాయని విద్యార్థులను తల్లిదండ్రులను ఒత్తిళ్లకు గురిచేస్తున్నాయని విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాహుల్, గణేష్, పృథ్వీ,

## గాంధీ ప్రతిష్టన్, గాంధీ ప్రతిష్ట, తెలంగాణ మహిళా యువజన

# రాష్ట్ర అధ్యక్షురాలుగా బొమ్మ ప్రవల్లిక నియామకం

- **చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం**

**దమ్మాయిగూడ/ జవహర్ నగర్ జూన్ 27 (నినాదం న్యూస్ ):** గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా బొమ్మ ప్రవల్లిక ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కలసాని సంజయ్ రెడ్డి లు. హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ లోనీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బొమ్మ ప్రవల్లికను తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కి ప్రపంచవ్యాప్తంగా 50 లక్షలకు పైగా అభిమాన గణం ఉన్నారని ఆయన పేర్కొన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, గాంధీజీ దేశానికి చేసిన సేవలను ప్రపంచ, దేశ రాష్ట్రవ్యాప్తంగా చాటి చెప్పడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. గాంధీజీ ఆనాడే మహిళలకు పెద్దపీట వేశాడని మహిళలకు 40 శాతానికి పైగా అవకాశం కల్పించిన ఘనత జాతిపిత గాంధీజీ దే అని గున్న రాజేందర్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బొమ్మ ప్రవల్లిక మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, విశిష్టతను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతపరిచి, గాంధీజీ చేసిన త్యాగాలను ప్రజలందరికీ విస్తృత పరుచుతానని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తోని పల్లెలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయి అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ప్రజలను చైతన్యపరిచి గాంధేయవాదాన్ని తీసుకెళ్లి గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని సాధించే దిశగా ముందుకు వెళ్తానని ప్రవల్లిక పేర్కొన్నారు. నాకు సహకరించిన పెద్దలు గున్న రాజేందర్ రెడ్డి, ప్రాణాల ప్రభాకర్ రెడ్డి, కలసాని సంజయ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, స్టేట్ కోఆర్డినేటర్, ప్రభాకర్ గాంధారి, రాష్ట్ర అధికార ప్రతినిధి, రవితేజ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులుగా లక్కాకుల వేణుగోపాల్, శశాంక్ రెడ్డి పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు ఘన సన్మానం




**చేవెళ్ల జూన్ 27( నినాదం న్యూస్):** చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం సార్ ను గురువారం చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ ముహమ్మద్ ఆసిఫ్ ఈ న్యాయవాది సురేందర్ యాదవ్ ఎండీ మోయిాజ్ యూ అనిల్ ఎండీ తాజా మియా మర్యాద పూర్వకంగా కలిశారు అనంతరం శాలువాతో సన్మానించారు. జిల్లా లో కొత్తగా ఏర్పడిన చేవెళ్ల మున్సిపాలిటీ కి మెరుగైన సేవలు అందించి, మంచి పేరు తేవాలి అన్నారు. చేవెళ్ల మునిసిపల్ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. పట్టణ అభివృద్ధి కోసం పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## బల్కంపేట ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న

# సొంటిరెడ్డి పున్నారెడ్డి దంపతులు

**కుత్బుల్లాపూర్, జూన్ 27 (నినాదం న్యూస్) :** ఆషాడమాస బోనాల సందర్భంగా శ్రీ బల్కంపేట రేణుక ఎల్లమ్మ తల్లిని మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా వెళ్లి దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన ప్రకటనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి జి నాయుడు పాల్గొన్నారు.



## సారెగూడెం బంగారు మైసమ్మ 6వ వార్షికోత్సవంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, జూన్ 27 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి సమీపంలోని సారెగూడెంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ బంగారు మైసమ్మ దేవస్థానం 6వ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం వేదపండితుల ఆశీర్వచనాల మధ్య ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాసరెడ్డి, డి.పోచంపల్లి మాజీ కౌన్సిలర్




యం.రాము గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నాగరాజు, సదానందం, యాదగిరి, మచ్చంధర్ రావు, కొల్తూరు మల్లేష్, శంకర్, రాజు, కె శ్రీశైలం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ బంగారం గొలుసు విక్రయిస్తూ నిందితుల అరెస్ట్

**కాప్రా జూన్ 27 (నినాదం న్యూస్):** నకిలీ బంగారం గొలుసు విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సుధాకర్ రెడ్డి కథనం ప్రకారం... డాక్టర్ ప్రియాంక చక్రిపురం చౌరస్తాలో ప్రియా స్మైల్ డెంటల్ క్లినిక్ ను నిర్వహిస్తుంది. గురువారం ముగ్గురు వ్యక్తులు ఆమె క్లినిక్ వద్ద కు వచ్చి తమ వద్ద కిలో బంగారం హారం ఉందని , తక్కువ ధరకు రూ. 4 లక్షలకు అమ్ముతామని తెలియజేశారు. దీంతో అనుమానం వచ్చి బంగారం గొలుసును పరిశీలించగా నకిలీ అని తేలింది. దీంతో డాక్టర్





ప్రియాంక చాకచక్యంగా పోలీసులకు సమాచారాన్ని అందించింది. వెంటనే పోలీసులు వెళ్లి.... ఉత్తరప్రదేశ్ ఆగ్రాకు చెందిన దేవేందర్ కుమార్ (65), రవి (30), గంకు భాయ్ (45) ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పౌరుల ప్రాథమిక హక్కులను

# ప్రభుత్వం హరించి వేసింది

- **ఇందిరా గాంధీ దేశంలో అత్యవసర పరిస్థితి విధించింది**
- **మాజీ శాసనమండలి సభ్యులు రామచంద్రరావు**

**వనపర్తి ప్రతినిధి, జూన్ 27(నినాదం న్యూస్) :** ఇందిరా గాంధీ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితిని వ్యతిరేకిస్తూ జూన్ 25న ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటామని మాజీ శాసన మండలి సభ్యులు ఎన్. రామచంద్రరావు అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ లో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అధ్యక్షతన ఎమర్జెన్సీ వ్యతిరేక దినం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనమండలి సభ్యులు ఎన్. రామచంద్ర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా విమర్జెన్సీ రోజుల్లో వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్ళిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, అనంతప్పా, లక్ష్మన్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1975 జూన్ 25 నుండి 1977 మార్చి వరకు అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో అత్యవసర పరిస్థితిని విధించిందని, ఈ సమయంలో పౌరుల ప్రాథమిక హక్కులను స్వేచ్ఛలను ప్రభుత్వం హరించి వేసిందని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో నియంత ఇందిరా గాంధీ తన ప్రత్యర్థులను జైలు పాలు చేయడంతో పాటు ప్రజాస్వామ్య హక్కులను హరించి వేసిందని చెప్పారు. ఇందిరా కుమారుడు సంజయ్ గాంధీ పెత్తనం నడిచిందని, నిర్బంధ కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిగాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, జ్యోతి రమణ, జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు, బండారు కుమారస్వామి, రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, సుమిత్రమ్మ, చిత్తారి ప్రభాకర్, గోపీనాథ్, కదిరే మధు, వారణాసి కల్పన, అలివేలమ్మ, సూగురు లక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు



## అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**- ఎంపీడీవో కార్యాలయం ఎదుట బీజేపీ నాయకుల నిరసన**



**భీమదేవరపల్లి జూన్ 27 (నినాదం న్యూస్):** అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీ రామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికీ కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి సన్నిహితులకే కేటాయిస్తున్నారని ఆరోపించారు. అధికారులను వదిలి ఇందిరమ్మ కమిటీలకు ఎలా అప్పగిస్తారని ఎంపీడీఓ పలుసార్లు విజ్ఞప్తి చేసిన ఫలితం లేకుండా పోయింది అన్నారు. అర్హులైన వారికి ఇండ్లు కేటాయించమంటే వ్యాంగంగా మాట్లాడుతున్నారని, దానీతో బీజేపీ నాయకులు ఎంపీడీఓ వెంటనే సస్పెండ్ చెయ్యాలి అని డిమాండ్ చేస్తూ నినాదాలు చెయ్యడం జరిగింది. ఎంపీడీఓ ను ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో వీరేశం కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, నాయకులు గుండెల్ని సదానందం, దొంగల వేణు, అంబీరు కవిత, బొజ్జపురి పృథ్వీరాజ్, రఘు నాయకుల ప్రదీప్ రెడ్డి,దొంగల రాణా ప్రతాప్, సాయి వంశీ, మహేష్, లక్కిరెడ్డి మల్లారెడ్డి, ములుగు సంపత్,బండారి కరుణాకర్, సింగం రాజేందర్, బైక్ ని అఖిల్, గద్ద రాజేందర్, రచ్చ జ్ఞానేశ్వర్, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి ఇస్కాన్ ఆధ్వర్యంలో

# జగన్నాథ రథయాత్ర

**కీసర, జూన్ 27, (నినాదం న్యూస్) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపల్ సమీపంలో రాంపల్లి ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో జగన్నాథ రథ యాత్ర అంగరంగ వైభోగంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి, స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఇస్కాన్ మందిరం పూజారులు, భక్తులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

- **విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి**
- **పీఏఈసీఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి**



**చేవెళ్ల జూన్ 27(నినాదం న్యూస్):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి అన్నారు. నినాదం పాత్రికేయులతో మాట్లాడుతూ వాతావరణంలో వచ్చిన మార్పులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని, అందువల్ల అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో ఇళ్ల ముందు వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. వర్షపు నీరు నిలువ ఉండడం వల్ల దోమలు స్వైరవిహారం చేస్తాయని, దోమలు ద్వారా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, బోదకాలు తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. జ్వరంలాంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని తెలిపారు.

**విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి..**

పాఠశాలలు పున:ప్రారంభం కావడంతో పిల్లలు స్కూల్ బస్సు ఎక్కేటప్పుడు తల్లిదండ్రులు దగ్గర ఉండి బస్సు ఎక్కించాలన్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థులు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత వార్డెన్ లది అని పేర్కొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

**చేవెళ్ల జూన్ 27(నినాదం న్యూస్):** ఇటీవల చేవెళ్ల నూతన మున్సిపల్ కమిషనర్ గా వెంకటేశం బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్ మర్యాద పూర్వకంగా ను కలిశారు. అనంతరం మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వెంట మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీ కృష్ణారెడ్డి సిబ్బంది రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

